

హ్యాపీ సండే..

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో "హ్యాపీ సండే" అనే వినూత్నమైన కార్యక్రమాన్ని మైపాడు గేట్ సెంటర్ స్మార్ట్ స్ట్రీట్ బజార్ ప్రాంతంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమిషనర్ వై.ఓ నందన్ లు హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వేదిక ద్వారా నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు ఆటపాటలతో అలరించారు. ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ అనిల్ కుమార్ తదితరులు బృందం నృత్యాలతో ఉత్సాహపరిచింది. ఇన్‌ఛార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పట్టణ పరిపాలక శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ ఆలోచనలతో రూపొందించిన ఈ కార్యక్రమం ఆదరణ పొందు తుందన్నారు.ప్రజా ప్రతినిధులు సంక్రాంతి కళ్యాణ్, ఓ.బిలి రవిచంద్ర, , మామిడాల మధు, , నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, టి పి ఆర్ ఓ వాసు బాబు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రహంతు జానీ ఉన్నారు.

ఆర్‌టిసిలో నియామకాలు చేపట్టాలి

ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

ఆర్‌టిసిలో ఖాళీలు భర్తీ చేసేందుకు ప్రభుత్వం తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం ఇక్కడ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల మరణించిన ఆర్టీసీ ఉద్యోగులకు దేశవ్యాప్త వాదులకు సంతాపం తెలిపారు. ఆర్‌టిసిలో పెరుగుతున్న అకాల మరణాల పట్ల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. పీఆర్‌సి కమిటీని ప్రభుత్వం తక్షణము వేయాలన్నారు. ఈ లోపుగా 30 శాతం ఇంటీరియమ్ రిలీఫ్ ప్రకటించాలని, పెండింగు కరువు భత్యాలు , సరెండర్ లీవ్ బకాయిలు, రిటైర్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని సమావేశం డిమాండ్ చేశారు. స్త్రీ శక్తి పథకానికి ప్రస్తుతం ఉన్న డిమాండ్‌కు తగిన విధంగా తక్షణము 4000 బస్సులను ప్రభుత్వం కొనుగోలు చేయాలని 11,000 మంది సిబ్బందిని నియమించాలన్నారు. రద్దీగా ఉన్న రూట్ లను గుర్తించి వెంటనే అదనపు బస్సులు వెయ్యాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమస్యలపై వివిధ ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపు నిచ్చారు. స్త్రీ శక్తి పథకంతో వివిధ జిల్లాలలో సిబ్బంది, ప్రయా ణికులు ఎదుర్కొం టున్న సమస్యలపై అధ్యయనం చేసి కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి తెలియ చేయాలని సమావేశం తీర్మానించింది. విద్యుత్ బస్సులు ఆర్టీసీలే నేరుగా నిర్వహించాలని ఇందుకోసం విద్యుత్ బస్సులో పాలసీలో మార్పు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వమంత్రి కి ఆన్లైన్ సంతకాల సేకరణ చేపట్టామని అభిప్రాయంలందరూ సంతకాలు చేయాలని పిలుపునిచ్చారు. సంస్థ నిర్వహిస్తున్న వివిధ పెట్రోల్ బంకులో నిర్వహణాపరమైన విధివిధానాలు రూపొందించాలని, అవినీతి జరిగిన చోట్ల సంబంధిత వ్యక్తులపై విచారించి చర్యలు తీసుకోవాలని, సంబంధం లేని వారి అక్రమ సస్పెన్షన్లను రద్దుచేసి విధులకు తీసుకోవాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. లేబర్ కోడ్ రద్దు కోసం దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు చేస్తున్న ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని, కార్మిక హక్కుల రక్షణ విషయంలో ఆర్టీసీ లోని అన్ని సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. స్త్రీ శక్తి సమస్యలు, ప్రమోషన్లు, ఆర్టీసీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణము ఆర్టీసీ యాజమాన్యం ప్రభుత్వము ఆర్టీసీ సంఘాలతో చర్చించాలని, రెండు సంఘాలకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో సభ్యత్వం ఇవ్వడం ద్వారా ఆర్టీసీ కార్మికులకు/ఉద్యోగులకు వచ్చే ప్రయోజనం లేదని, ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికల ద్వారా గుర్తింపు సంఘాలను నిర్ణయించాలని స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది.సంస్థ నేరుగా విద్యుత్ బస్సులు నడిపేలా దశలవారీ ఉద్యమాన్ని ప్రయాణికులు ప్రజల సహకారంతో నిర్వహిస్తామని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట సుబ్రమణ్యం పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

పోస్టర్ ఆవిష్కరణ

అనంతరం విశాఖలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలకు సహకారం అందించాలని, మహాసభల పోస్టర్లను సమావేశంలో ఆవిష్కరించారు. మహాసభల సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషన్లు, ప్రదర్శనలలో ఆర్టీసీ ఉద్యోగ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్కె జిలానీ భాష, ఉప ప్రధాన కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, ఉపాధ్యక్షులు ఈ. శివ కుమార్, నాగేంద్ర, కష్టారావు, అజం ఖాన్, రాష్ట్ర కార్యదర్శులు రాజేశ్వరి, వినిలా, సుజాత, దశరథ కె. శ్రీనివాసులు తిరుపతి రెడ్డి, జిల్లా కార్యదర్శులు రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

డివైఎఫ్ఐ ఆధ్వర్యాన రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు :డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వివిఆర్ నగర్ ప్రాంతంలో ఎస్కె రోషన్ ఉత్తరక్రియ సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి రమణ మాట్లాడుతూ యువతతో పాటు వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి గోను చైతన్య మాట్లాడుతూ రక్తదానం ద్వారా సమాజానికి సేవ చేయాలని యువత ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ రూరల్ సహాయ కార్యదర్శి డి రాజా మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, యువత ముందుండి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ డివైఎఫ్ఐ నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, కొండా ప్రసాద్ , కట్టా సతీష్, పెంచల నరసయ్య, ఎస్కె రఫీ, కోటేశ్వరరావు, సుధాకర్, తదితరులు మాట్లాడుతూ రోషన్ ని కోల్పోవడం తీరని లోటు అని చెప్పడం జరిగింది రోషన్ కుటుంబాన్ని పార్టీగా అండగా ఉంటాం అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నరసింహ , సుబ్రహ్మణ్యం, సన్నీ, చంటి, ఇక్బాల , చిన్న రాజా, వెంకట, బాపనయ్య పాల్గొన్నారు.

విధేయతకు టిడిపి పట్టం..!

మళ్లీ 'బీద' 'చేజర్ల'

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకత్వాన్ని ప్రకటించింది. ఆ పార్టీ జాతీయ అదక్ష్యులు నారా చంద్రబాబునాయుడు ఆదివారం ప్రకటించారు. టిడిపి జిల్లా అధ్యక్షులుగా బీద రవిచంద్ర యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డిని నియమించారు. పార్టీ విధేయయతలకు మళ్లీ పట్టిం కట్టినట్లు ఆ పార్టీ నాయకత్వం బావిస్తోంది. బీద రవిచంద్ర ఇప్పటి నాలుగు సార్లు పార్టీ అధ్యక్షులుగా వ్యవహరించారు. 2012 నుంచి 2020 వరకు కొనసాగారు. మళ్లీ ఇప్పుడు అవకాశం కల్పించారు.చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి వరుసగా ఐదోసారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2012 నుంచి 2025 వరకు కొనసాగుతున్నారు. తెలుగుదేశం పార్టీలో ఇప్పుడు ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు వివిధ హోదాల్లో కొనసాగుతున్నారు. ఎంపి, ఎంఎల్‌ఎలు, మంత్రులుగా ఉన్నారు. పార్టీలో సమన్వయ సమస్య తీవ్రంగా ఉంది. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు పార్టీ వ్యవహారం ఉంది. ఒప్పుడు పార్టీ కార్యాలయం, అధ్యక్షులు ముఖ్య నాయకుల సలహాలు, సూచనలు పాటించి పార్టీ నడిచేది. ఇప్పుడు పార్టీ కార్యాలయం వైపు కన్నెత్తి చూడడం లేదు. మంత్రులు, ఎంఎల్‌ఎలు నెలకు ఒకసారి కూడా పార్టీ కార్యాలయం, వైపు గాని, పార్టీ నియమ నిబంధనలు గాని పాటించడం లేదని తెలుస్తోంది. అనేక మంది ఎంఎల్‌ఎలు వైసిపి నుంచి ఇక్కడకు వచ్చి రాజకీయాలు చేస్తున్నారు. రేపు రాజకీయ పరిస్థితులు ఎలా ఉంటాయోనని అనుమానం పార్టీ అధిష్టానానికి ఉన్నట్లు ఉంది. అందుకే పార్టీకి విధేయులైన బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డిలకు మళ్లీ పార్టీ పగ్గాలు అప్పగించినట్లు సమాచారం.

బీద రవిచంద్ర (అధ్యక్షులు)

చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి (ప్రధాన కార్యదర్శి)

'ఉపాధి' చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని వ్యతిరేకిస్తూ

నేడు నిరసనలు : సిపిఎం

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడాన్ని నిరసిస్తూ నేడు నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. యుపిఎ ప్రభుత్వం పేదల కోసం తీసుకొచ్చిన ఈచట్టాన్ని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. ఈ బిల్లును వెంటనే ఉపసంహ రించుకోవాలని కోరుతూ నేడు ఉదయం 10 గంటలకు గాంధీ బొమ్మ వద్ద వాపమక్షాల ఆధ్వర్యంలో నిసనన కార్యక్రమం ఉంటుందన్నారు. పట్టణ కమిటీలు, మండల కమిటీలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

చంద్రబాబు హుందాగా ప్రవర్తించాలి

సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ

ప్రజాశక్తి -నెల్లూరు ఎడ్యుకేషన్ :ఎపి ప్రజలను అగౌరపరిచేలా, అభివృద్ధి నిధుల కోసం కేంద్రం వద్ద భిక్షం ఎత్తుకునే రీతిలో సిఎం చంద్రబాబు ప్రవరిస్తున్నాడని, ఆయన హుందాగా వ్యవహరిం చాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. నెల్లూరు పర్యటనకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్యతో కలిసి వచ్చిన ఆయన స్థానిక స్టోన్ హౌస్‌పేటలని ఓ కళ్యాణ మండపంలో విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు, నితీష్ కుమార్ మద్దతుతో నరేంద్రమోడి ప్రధాని అయ్యారన్నారు. ఆయన ప్రధానిగా కొనసాగుతున్నారంటే చంద్రబాబు మద్దతునో నని గుర్తుంచుకోవాలన్నారు. అయితే తమ రాష్ట్రాభివృద్ధికి నిధులు కావాలని అడగాలే గానీ భిక్షమెత్తేలా వ్యవహరించకూడాదన్నారు. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించడం సరికాదన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వర్య మాట్లాడుతూ నెల్లూరులో గంజాయి, మాదక ద్రవ్యాలు సేవించి హత్యలకు పాల్పడం దారుణ మన్నారు. వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి పాల్గొన్నారు.

విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ,రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య

కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి- సైదాపురం

సైదాపురం, రాపూరు, కలువాయి లను తిరుపతిలో విలీనం చేయాలన్న ప్రతిపాదనను విరమించుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని నెల్లూరు జిల్లా సాధన జె ఏ సి సభ్యులు హెచ్చరించారు. సైదాపురం మండలం కేంద్రంలో ఆ మూడు మండలాలలను నెల్లూరులోనే ఉంచాలని కోరుతూ జరుగుతున్న దీక్షలు ఆదివారం ఆరో రోజుకు చేరాయి. ఈ శిబిరానికి నెల్లూరు జిల్లా పూలే టీచర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కె రవి పాల్గొని మాట్లాడారు. సిద్దయ్య, రత్నకుమార్, వేణు గోపాల్ రావు, రత్నయ్య, బాబు రావు, రమణయ్య, చెంచయ్య, పూలే టీచర్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మా రవి, ఎస్ డి షరీఫ్ బాబు, చిరంజీవి, జి వి రత్నం, తిరుపతయ్య, యుగంధర్, ప్రసాద్, సుబ్రమణ్యం, సుదీర్ పాల్గొన్నారు.

హోటల్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని కోవూరు రోడ్డులో కొత్తగా ఏర్పాటుచేసిన హోటల్ అభిరుచి గ్రాండ్‌ను ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభిం చారు. ఎంఎల్‌ఎతో పాటు పాటు మున్సిపల్ కమిషనర్ కే,అనుష జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హోటల్ నిర్వాహకులు మద్రిపూడి శ్రీనివాసరావుకు ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు ఆల్ ద బెస్ట్ చెప్పారు. వ్యాపారం వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు పట్టణ టిడిపి మాజీ అద్యక్షుడు పిటికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివా సరావు, కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, గడ్డం మాలకొండయ్య, గుళ్లా సుధాకర్ ఉన్నారు.

హోటల్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

క్రీడలతో మానసికోల్లాసం..

ప్రజాశక్తి-నెల్లూరు :ఈనెల 20, 21 తేదీల్లో డైట్ పల్లిపాడు, ఇందుకూరుపేటలో జరిగిన జిల్లా స్థాయి లీప్ క్రికెట్, త్రో బాల్ పోటీల విజేతలకు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టరు రాజా బాలాజీ రావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ క్రీడా పోటీలు ఉపాధ్యాయులకు మానసిక ఉల్లాసం కలిగించడమే కాకుండా పని ఒత్తిడిని తగ్గించడంలో సహకరిస్తాయని తెలిపారు. సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త డి. వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఈ క్రీడీలు ఉపాధ్యాయులు తమ దినచర్య విద్యాబోధనలో మరింత మెరుగ్గా రాణించేందుకు దోహదం చేస్తాయన్నారు.

విజేతలు వీరే..

క్రికెట్‌లో కావలి డివిజన్ –విడవలూరు జట్టు విజేతగా, నెల్లూరు డివిజన్ – నెల్లూరు అర్బన్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. త్రో బాల్‌లో నెల్లూరు డివిజన్ – నెల్లూరు అర్బన్ జట్టు విజేతగా, కందుకూరు డివిజన్ – లింగసముద్రం జట్టు రన్నరప్‌గా నిలిచింది. పై జట్లలో ఉత్తమ ప్రదర్శన చేసిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ఉపవిద్యాశాఖాధికారి శ్రీ నాయక్ , ఇందుకూరుపేట మండల విద్యాశాఖాధికారి సునీల్ కుమార్ , మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్లు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ, వివిధ డివిజన్ల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని పామూరు రోడ్డులో బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలం పియాడ్ స్కూల్లో కందుకూరు "హేష్విత మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల" ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి వచ్చిన డాక్టర్స్ గౌతమ్ నెప్పల,పాలడుగు దేవి నవ్య లు విద్యార్థులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కి ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారుబి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాపితంగా పల్స్‌పోలియో

ప్రజాశక్తి-నెల్లూరు

రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పిల్లల జీవితానికి రక్షణ కల్పించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత పిలుపు నిచ్చారు. ఆదివారం 21వ తేదీ దేశవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టరు వి సుజాత, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి హేమ సుజన్, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ తదితరు అధికారులతో కలిసి నగరంలోని జి జి హెచ్ లోని చిన్నపిల్లల విభాగము వద్ద ఏర్పాటుచేసిన పల్స్ పోలియో బూత్ లో నవజాత శిశు వులకు పోలియో చుక్కలు వేసి లాంచనంగా ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ వి సుజాత, నగలపారక సంస్థ కమిషనర్ నందన్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ హేమ సుజన్ మాట్లాడారు. పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డి ఐ ఓ డాక్టర్ ఉమామహేశ్వరి, జి జి హెచ్ పీడియాట్రిక్ హెచ్‌ఓడి డాక్టర్ సర్దార్ సుల్తానా, డెమో కే కనక రత్నం, డి ఎం ఓ ఈ హుస్సేన్ అమ్మ, డిపి ఎం ఓ డాక్టర్ సునీల్ కుమార్, ఎమ్ హెచ్ ఓ డాక్టర్ కనకాద్రి, పోలియో సర్వేలన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్, పీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ శేషమ్మ, డాక్టర్ శ్రీరామ్ కుమార్ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ రమాదేవి, డాక్టర్ రాజశేఖర్, డిప్యూటీహెచ్‌ఓ అశోక్, ఏఎస్‌ఓ రమేష్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం అమలు తీరును పరిశీలించుటకు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నుంచి పల్స్ పోలియో మానిటరింగ్ అధికారిగా నియమించిన ఏపీ సాక్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై కామేశ్వర్ ప్రసాద్ నగరంలోని పలు పల్స్ పోలియో బూత్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి, సిబ్బంది పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న తీరుని నిశితంగా గమనించి పలు సూచనలు చేశారు.

చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న డిఎంహెచ్‌ఒ వి. సుజాత

ప్రజాశక్తి-కందుకూరు : పల్స్ పోలియో సందర్భంగా పట్టణంలోని జనార్ధన కాలనీ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఆదివారం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అప్పుడే పుట్టిన చిన్నారుల దగ్గర నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఎంఎల్‌ఎ సూచించారు. పోలియో రహిత సమాజం కోసం న వా క రిం చా ల న్నా రు . మున్సిపల్ కమిషనర్ కొర్రపాటి అనూష, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు కూడా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. డిప్యూటీ డిహెచ్‌ఒ రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు డాక్టర్ బ్యూ గ్రేస్, డాక్టర్ స్టెల్లా కారుణ్య, పీహెచ్‌ఎన్ ఐ పద్మావతి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, వార్డు అధ్యక్షులు షేక్ నాగూర్, పొడపాటి మాధవ, పువ్వాడి కోటయ్య, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కందుకూరులో..

గుడ్లూరురూరల్ :పల్స్ పోలియో కార్యక్రమం గుడ్లూరు మండలంలోని పరకొండపాడు సచివాల యంలో జరిగింది. డాక్టర్ ఎల్ సాయి ప్రియాంక, ఎన్ఎం. జాజుల కోమలి, అంగన్వాడి కార్యకర్త ఎస్ .కే. పద్మజ ఆశా కార్యకర్త శేషమ్మ. ఆయా. రేష్మ పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : మండలంలో ఆదివారం 96 శాతం పల్స్ పోలియో నమోదైటన్లు స్థానిక పి హెచ్ సి వైద్యాధికారి సిద్ధప్ప తెలిపారు మండలంలో 36 బూతులకు నలుగురు చొప్పున 144 మంది సిబ్బంది మరియు రూట్ సూపర్వైజర్లు నలుగురు ఒక మొబైల్ టీం పని చేసినట్లు ఆయన తెలిపారు డాక్టర్ దినేష్ సిహెచ్ శివరామయ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు

నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ప్రభుత్వ సర్వజన ప్రధాన ఆసుపత్రి ప్రాంగణం మెటర్నిటీ విభాగంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. డిఎంహెచ్వో డాక్టర్ సుజాత, నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి కనకాద్రి ,డి.ఐ.ఓ డాక్టర్ ఉమామహేశ్వరి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

సైదాపురం : మండలంలోని సైదాపురం, ఊటుకూరు గ్రామాల్లో పల్స్‌పోలియో నిర్వహించారు. ఎంపిడిఒ రామ్మోహన్‌రెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒ వెంకటరమణయ్య పాల్గొన్నారు.

కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :

నగరంలోని 18,19,20 డివిజన్ల టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి నూకరాజు మదన్ కుమార్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకోని ఆయన సహాయ సహకారాలతో ఎం.ఆర్ భవనంలో ఉచిత మెగా వైద్య శిబిరం, క్యాన్సర్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. మెడికవర్ వైద్యశాల ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ మేకల వెంకట సుధాకర్, సీనియర్ కన్సల్టేంట్ ఆర్థోపెడిక్ ఆర్థోస్కోపి,డాక్టర్ ఎం, జయరామ్ కన్సల్టేంట్ కార్డియాలజిస్ట్,డాక్టర్ పి. విజయకుమార్ సీనియర్ వైద్యడు మధుమేహ వ్యాధి నిపుణుడు, డాక్టర్ ఎం. రమేష్ బాబు కన్సల్టేంట్ సర్జకల్ అంకలాజిస్ట్ పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని బందావనంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. కేకు కట్ చేసి, అందరికీ ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్‌ఎ ఎమ్మెల్యే నాగేశ్వం రావు మాట్లాడుతూ తోటివారి పట్ల దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుప్రభువు సందేశం ఇచ్చారని అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉన్నం వీరస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, కంద్ర మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, పులి నాగరాజు, సుదర్శి శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ అనివేటి మండప నిర్మాణ పనుల కోసం ఆదివారం లింగసముద్రం మండలం, వెంగలాపురం గ్రామానికి చెందిన మేకల రామాంజనేయులు భార్య అల్లూరమ్మ రూ. 5 వేలు విరాళంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావుకు అందజేశారు.వారికి అలయ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు

వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కేక్ కట్ చేసి జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ జగనన్న లేని లోటు రాష్ట్ర ప్రజలకు ఇప్పుడు తెలిసివచ్చిందన్నారు. మరోసారి జగన్‌ను ప్రజలు ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, జిల్లా జాయింట్ సెక్రెటరీ తోకల కొండయ్య,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు,జిల్లా ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం,జిల్లా యాక్టివిటీ సెక్రటరీలు చీమల రాజా, పాశం కొండయ్య,గారా మనోహర్, నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యరమాల నాగభూషణం ఉన్నారు.

నెల్లూరు అర్బన్ : నగరంలో వైసిపి అధినేత జగన్మోహన్‌ఌెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో 54 కేజీల భారీ కేక్ కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గుడ్లూరు :జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గుడ్లూరులో ఘనంగా నిర్వహించారు. వైపసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై మాట్లాడారు.అనంతరం ఆనందం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అన్నదానం చేపట్టారు.మండల వైసిపి నాయకులు బిల్లా రమణయ్య గాజులు కిషోర్ గొర్ల రమేష్ కొర్ని పాటి రవిచంద్ర రెడ్డి ఉన్నారు.

నెల్లూరులో..

ఉలవపాడు: ఉలవపాడులో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. కేక్ కట్ చేశారు.అనంతరం పేద మహిళలకు చీరల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఉలవపాడు మండల వైసిపి అధ్యక్షులు ననం పోతురాజు, వైసిపి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేశవరం. జాలి రెడ్డి, ఎంపీపీ మస్తానమ్మ, మండల కో ఆప్షన్ షేక్ ఖాదర్ బాషా,వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజిల్, ఎంపిటిసి రాధమ్మ పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : స్థానిక వైసిపి కార్యాలయంలో మండల కన్వీనర్ అను మూల లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో ఆదివారం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. మండల కన్వీనర్ లక్ష్మీనరసింహం కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులకు తినిపించారు. మండల వైసీపీ ఉపాధ్యక్షులు నాగిరెడ్డి శివరామిరెడ్డి పొట్టేళ్ల క్రిష్టయ్య జిల్లా ఉపాధ్యక్షులు కట్ట హనుమంతరావు నాయకులు నల్లమోతు చంద్రమౌళి గుత్తా గోపి ఎంపీటీసీలు చింతలపూడి రవీంద్ర చౌడబోయిన యానాది అమ్మపాలన సర్పంచి సన్నీ బోయిన ఓబుల కొండయ్య ఉన్నారు.



వలేటివారిపాలెంలో..

దుకాణాలు పున:ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు :గత కొన్ని రోజులుగా సండే మార్కెట్ ప్రాంతంలో సిసి రోడ్లు నిర్మాణం చేస్తున్న కారణంగా మూత పడిన సండే మార్కెట్‌లోని రెడీమేడ్ షాప్‌లను పునఃప్రారంభించారు. ఆదివారం ఆమార్కెట్ గౌరవాధ్యక్షులు జె. కిశోర్‌బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984లో గాంధీ బొమ్మ నుంచి ఎ.సి.బొమ్మ వరకు రోడ్డు మార్జిన్ లో చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపించేందుకు పోలీసులు ఆ దుకాణాలను తొలగించారన్నారు. జిల్లా అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్ళి ప్రస్తుతం ఉన్న సండే మార్కెట్ స్థలాన్ని సాధించు కున్నామన్నారు. ప్రజలు గతంలో వలె సండే మార్కెట్‌ను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. సంఘ అధ్యక్షులు ఎండి హాఫీజుద్దీన్ అధ్యక్షత వహించారు. కార్యదర్శి ఆర్ సెందిల్ కుమార్ మాజీ కార్యదర్శి పి శరవణన్ సీనియర్ సభ్యులు టి చంద్రన్, జిలాని బాషా పాల్గొన్నారు.

బాధితులకు ఎంఎల్ఎ కాకర్ల అండ..

ప్రజాశక్తి-వింజమూరు

ఇల్లు కాలిపోయి నిరాశ్రయులుగా మిగిలిపోయిన బాధితులకు ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ కొండంత అండనిచ్చారు. వింజమూరు మండలం నల్లగొండ్ల ఎస్‌టి కాలనీకి చెందిన పోలయ్య ఇల్లు శనివారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆదివారం సాయంత్రం వారి నివాసం వద్దకు వెళ్లి బాధితులతో మాట్లాడి వారిని పరామర్శించారు. జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని టిడిపి, నాయకులు, తాను అండగా ఉంటామని భరోసా కల్పించారు. శ్రీ కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా తక్షణ ఆర్థిక సహాయంగా రూ.25 వేలను అందజేశారు. అదేవిధంగా వారికి ప్రభుత్వం ద్వారా రెండు కాలనీలను మంజూరు చేయించి ఇంటిని నిర్మించి ఇస్తామని తెలిపారు. అత్యవసరంగా ఉండేందుకు తాత్కాలిక ఇంటిని ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. అదేవిధంగా కాలనీలో పలు సమస్యలను ఎంఎల్ఏ దృష్టికి తీసుకురాగా వెంటనే అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, స్థానిక నాయకులు, అనిపి రెడ్డి తిరుపాలు రెడ్డి, మాజీ సర్పంచ్ పెంచలరెడ్డి, బి సుబ్రహ్మణ్యం, ఓబులరెడ్డి, మురళి, అశోక్, శ్రీనివాసులు రెడ్డి, వెంగళరావు, గూడా నవీన్, సుబ్బరాయుడు, దనిరెడ్డి సురేష్ తదితరులు ఉన్నారు.

క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-బిట్రగుంట

మండల కేంద్రమైన బోగోలు పంచాయతీ తిప్ప గ్రామంలో గత ఆరు రోజులుగా టిడిపి క్రికెట్ టోర్నమెంట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన మ్యాచ్‌కు టిడిపి కోవూరుపల్లి నైన్త్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ నాయకుడు ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సింగపేట, ఉమామహేశ్వరపురం జట్లు పోటీపడ్డాయి. ఉమామహేశ్వరపురం టీం గెలుపొందగా వీరి టీంకు విజయోత్సవాలు చేర్పిన హంసర్ 1 మ్యాన్ ఆఫ్ ద సిరీస్ ట్రోఫీ తోపాటు ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి రూ.1000 బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో క్రాంతి కుమార్, మనోహర్, రంజిత్ కుమార్, రవి, శేఖర్, కృష్ణ, వినీత్, అబ్బయ్య, జి బాబు, అలెక్స్, జి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం

ప్రజాశక్తి-కావలి

కావలి డిఎంహెచ్ కళ్యాణ మండపంలో ఆదివారం మీకోసం సేవా సంస్థ అధ్యక్షులు రాయపాటి దిలీప్ కుమార్ నేతృత్వంలో కావలి స్వచ్ఛంద సంస్థల, ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు, షేక్.ఖాదర్ బాషా ఆధ్వర్యంలో కావలి వాస్తవ్యులు, సౌమ్యులు విద్యావేత్త, సాహితీవేత్త, సుపరిచితులు రాష్ట్ర తెలుగు, సంస్కృత, అకాడమీ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించి మొదటి సారిగా కావలి కి విచ్చేయు భళ సందర్భంగా ఆర్.డి. విల్సన్‌ని దుస్సాలువాలు, పుష్ప మాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాయపాటి దిలీప్ కుమార్, మొఘల్ సలీం బేగ్, మొఘల్ శిరాజ్ అహమ్మద్ బేగ్, దామ మధుసూదన్ రావు, తోట.వెంకటేశ్వర్లు, పొన్నగంటి మాధవి, సి.శారద, పి.నాగమణి, ఎం.మాలకొండారెడ్డి, ఎం.వి.ఎన్ రమణయ్య, సయ్యద్. ఘనిబాషా, వై. కిరణ్ కుమార్, నందిపాటి రమేష్, ఎం.అజిత్ బాబు, ఎం.సాయి ప్రసాద్, ఘంటసాల రామచంద్రయ్య, ఒ.మస్తానయ్య, సి.హెచ్. ప్రభాకర్, సయద్. మహబూబ్ బాషా, మురళికృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం నివాసులు, సంయుక్త సేవాసంస్థ సభ్యులు, సామాజిక సేవాతత్పరులు, గంథం ప్రసన్నాజనేయులు, నేలటూరి శివప్రసాద్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థుల మధ్య ఘనంగా పుట్టినరోజు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, ఆర్.వి.డి.ఎస్. వెంకటేశ్వర్లు, షేక్.మహబూబ్ బాషా, కాగొళ్ళు.రాందుర్గ విద్యార్థిని విద్యార్థులు, ట్యూషన్ టీచర్లు పాల్గొన్నారు.

రైతాంగానికి అందుబాటులో 'యూరియా'

వ్యవసాయ శాఖ జెడి సత్యవాణి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో జిల్లా రైతాంగం పంట సాగుబడి చేసేందుకు అవసరమైన అన్ని పనులు నిర్వహించుకోవడంలో బిజీబిజీగా ఉన్నారు. అయితే తమ పంట దిగుబడి రైతు ఆశించిన మేరకు చేసుకొనేందుకు అవసరమైన ఎరువుల కోసం రైతు సేవా కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు తమ పంట దిగుబడి పెంచుకొనేందుకు వినియోగించే యూరియా కొరత లేకుండా సరఫరా చేసేందుకు ఎటువంటి చర్యలు ప్రభుత్వం చేపట్టిందో వ్యవసాయ శాఖ జెడి సత్యవాణి మాటల్లో...

ఇంటర్వ్యూ

ప్రశ్న. జిల్లాలో రైతాంగానికి అవసరమైన మేరకు యూరియాను ప్రభుత్వం సరఫరా చేస్తుందా.. చేస్తుంటే ఇప్పటి వరకు ఏంత మేరకు సరఫరా చేసింది..?

జవాబు. జిల్లాలో వ్యవసాయ సీజన్‌కు అవసరమైన మేరకు రైతాంగానికి సరఫరా చేసేందుకు యూరియా అందుబాటులో ఉంది. జిల్లాలో యూరియా కొరత లేదు. రైతులు ఎటువంటి పరిస్థితుల్లో యూరియాను వాడరాదన్నారు. ఇప్పటి వరకు జిల్లా రైతాంగానికి 37,064 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశాం. డిసెంబర్‌కు 16వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రస్తుతం 18,710 మెట్రిక్ టన్నుల యూరియా కోఆపరేటివ్ సొసైటీలల్లో, ఆర్ఎస్‌కెలల్లో, మార్క్‌ఫెడ్ గోడౌన్లలో, రిటైల్, హోల్‌సేల్, కంపెనీ గోడౌన్‌లల్లో అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న. జిల్లాలో ఎన్ని హెక్టార్లలో రైతులు పంట సాగుబడి చేస్తున్నారు..? రైతు సేవా కేంద్రాల ద్వారా ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశారు. జిల్లాలో ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశారు.?

జవాబు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 32,418 హెక్టార్లలో పంటను రైతాంగం సాగుబడి చేస్తుంది. మార్క్‌ఫెడ్ ద్వారా పిఎసిఎస్‌లకు 7871 మెట్రిక్ టన్నులు, రైతు సేవాకేంద్రాల ద్వారా 2,287 మెట్రిక్ టన్నులు మొత్తం కలుపుకోని 10,159 మెట్రిక్ టన్నుల యూరియాను రైతాంగానికి సరఫరా చేశాం.

ప్రశ్న. ఏయే ప్రాంతానికి ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశారు..?

జవాబు. మార్క్‌ఫెడ్ ద్వారా వరి పంటను అధికంగా సాగుబడి చేస్తున్న కోవూరు నియోజకవర్గానికి 1,01,822 బస్తాల యూరియా, రూరల్ నియోజకవర్గానికి 33,222 యూరియా బస్తాలు, కావలి నియోజకవర్గానికి 30, 022 బస్తాల యూరి యా, సర్వేపల్లి ప్రాంతానికి 27వేల యూరియా బస్తాలు, ఆత్మకూరు నియోజక వర్గ ప్రాంతానికి 22, 500 యూరియా బస్తాలు, ఉదయగిరి నియోజకవర్గానికి 6,500 బస్తాల యూరియా, కందుకూరు నియోజకవర్గానికి 2,500 యూరియా బస్తాలు, వెంకటగిరి ప్రాంతానికి 2400 బస్తాల యూరియా సరఫరా చేశాం.

బానిస కార్మిక చట్టాలను తిప్పికొట్టాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి 'గోగుల'

ప్రజాశక్తి-ముత్తుకూరు

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి 'గోగుల' శ్రీనువాసులు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో బానిస కార్మిక చట్టాలు వస్తున్నాయని ఈ చట్టాలను కార్మిక వర్గం తిప్పి కొట్టాలని జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి గోగుల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు సిఐటియు ఆధ్వర్యంలో విశాఖ పట్నంలో నిర్వహిస్తున్న సిఐటియు ఆల్ ఇండియా 18వ మహాసభను జయప్రదం చేద్దాం.. రండి.. అనే నినాదంతో కృష్ణపట్నం శ్రామిక ఉత్సవ్-2025 కార్యక్రమాన్ని ఆదివారం బస్టాండ్ సెంటర్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ప్రజాచైతన్య గేయాలు పాడారు. అదేవిధంగా కోలాటం ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల శ్రీనివాసులు మాట్లాడారు. ముత్తుకూరు పరిశ్రమల ప్రాంతం అయినప్పటికీ పరిశ్రమల్లో కనీస వేతనాలు అమలు కావడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థ ఎపి జెన్కో కేంద్రాన్ని ప్రయివేట్ పరం చేయాలన్న ఆలోచన చేసిన అప్పటి ప్రభుత్వానికి తగిన బుద్ధిచెబుతూ 396 రోజులు ధర్నా నిర్వహించిన సందర్భాలు ఉన్నాయన్నారు. విశాఖపట్నంలో స్టీల్ ప్లాంట్ పోరాటం, ఆశా వర్కర్లకు వేతనాలు పెంపు తదితర పోరాటాలు చేశామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ 24 చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం దురదృష్టకరమని ఆయన అన్నారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నెలలో సిఐటియుతోపాటు పది కార్మికసంఘాలు సమ్మె చేస్తున్నాయని తెలిపారు. కార్మికులంతా విశాఖపట్నం వచ్చి మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. జిల్లా సిఐటియు కార్యదర్శి గడ్డం అంకయ్య మాట్లాడారు. 11 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కృష్ణపట్నం శ్రామికులు ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. పెద్ద ఎత్తున కార్మికులు తరలి వెళ్లారని జిల్లా సిఐటియు కార్యదర్శి అన్నారు. ముత్తుకూరు మండల కోకన్వీనర్ షేక్ మస్తాన్ షా, ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు పట్టపు జయరామయ్య, పెడకాల శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు నక్క రాధయ్య, పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని కావలి యడవల్లి గ్రామంలో క్రిస్మస్ పండుగను దృష్టిలో పెట్టుకొని, ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా కాలనీలోని సుమారు 75 కుటుంబాలకు ఆరు రకాల సుమారుగా రూ.800 విలువ చేసే నిత్యావసర సరుకుల కిట్లను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సౌజన్యంతో జిల్లా మాజీ తెలుగు యువత అధ్యక్షులు ఏలూరు మాల్యాద్రి నాయుడు తన సొంత నిధులతో పంపిణీ చేశారు. ఇదే వారి కుటుంబం గత 30 సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మాల్యాద్రినాయుడు మాట్లాడుతూ వారి కుటుంబాలలో అందరూ సంతోషంతో జీవించాలని క్రిస్మస్, నూతన సంవత్సర పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి ముప్పూరి ధనమ్మ, ఉప సర్పంచ్ మట్టా అన్నపూర్ణమ్మ, వార్డు మెంబర్ మన్నం మోహన్ రావు, మాజీ సర్పంచి వల్లాపుర విమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేస్తున్న దృశ్యం

ఆర్.డి.విల్సన్‌కు ఆత్మీయ అభినందన

ప్రజాశక్తి - కావలి : కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి – నారాయణ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఎపి తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్.డి. విల్సన్ (శరత్ చంద్ర) ఆత్మీయ అభినందన సభ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డికి కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. సభలో ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి ఆర్.డి. విల్సన్ (శరత్ చంద్ర)ని శాలువా కప్పి, పూల బొకే అందజేసిన ఘనంగా సత్కరించారు. హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, జనసేన నాయకులు పొబ్బా సాయివిఠల్, నాయకులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, తదితరులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

నిధులు మంజూరుపై హర్షం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని వాసిలి గ్రామ పంచాయతీలో సిసి రోడ్డు నిర్మాణానికి రూ.49లక్షల నిధులు మంజూరు చేయించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి టిడిపి రూరల్ మండల అధ్యక్షులు వాసిలి గ్రామనాయకులు సుంకర పెంచలయ్య చౌదరి కృతజ్ఞతలు తెలియజేశారు. వాసిలి గ్రామములోకి వెళ్లే రహదారి పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రజలకు ఇబ్బంది కరంగా ఉందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వాసిలి రోడ్డుకు నిధులు మంజూరు చేయించారని సుంకర పెంచలయ్య చౌదరి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న మంత్రి రామనారాయణరెడ్డి సేవలు మరువలేనివని అన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలి

జిఓ కాపీలను దగ్ధం చేస్తున్న ఉపాధి కార్మికులు

ప్రజాశక్తి-బిట్రగుంట

కేంద్ర ప్రభుత్వం పేరుమార్చిన ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్పించడంను నిరసనగా బోగోలు మండలం కోరుపల్లి పంచాయతీ గిరిజన కాలనీలో ఆదివారం కొత్త చట్టాలకు వ్యతిరేకంగా కొత్త జిఒ కాగితాలను ఉపాధి హామీ కూలీలు, సిపిఎం నాయకులు తగలబెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి, జిల్లా నాయకులు తుమ్మల రమణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టాలను రద్దు చేయాలన్నారు. పాత చట్టాన్నే అమలు చేయాలని మహాత్మా గాంధీ పేరును అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రాధాకృష్ణయ్య, సిఐటియు నాయకులు అమీర్ భాష, స్థానిక నాయకులు వెంకటరత్నం, రమణయ్య, కార్మిక మహిళలు పాల్గొన్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టంను యథాతథంగా కొనసాగించాలని రైతుసంఘం నేత కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కృష్ణంరెడ్డిపల్లి గ్రామంలో ఉపాధి కూలీలతో స్థానిక గ్రామస్తులతో ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

ప్రజాశక్తి 2026 సంవత్సరానికి సంబంధించిన "కావలి నూతన క్యాలెండర్‌"ను కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఎంఎల్ఎ నివాసంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజాశక్తి రూపొందించిన 2026 నూతన క్యాలెండర్ ఎంతో ఆకర్షణీయంగా, అద్భుతంగా రూపొందిందని ప్రశంసించారు. ప్రజలలో అవగాహన కల్పించడంలో సమాజహిత కార్యక్రమాలకు దోహదపడేలా క్యాలెండర్ ఉండడం అభినందనీయమన్నారు. ప్రజాశక్తి సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంఎల్ఏకు కృతజ్ఞతలు తెయజేశారు.

పలుచోట్ల పల్స్ పోలియో

కావలిలో..

ప్రజాశక్తి - కావలి : పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కావలి ముసునూరు 15వ వార్డు జెడ్‌పి హైస్కూల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని కావలి ఆర్‌డిఒ ఎం.సన్నీవంశీకృష్ణ, వైద్య అధికారులు, వార్డు నాయకులతో కలిసి ఎంఎల్ఎ కృష్ణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు, వైద్యసిబ్బంది, వార్డు నాయకులు తదితరులు పాల్గొని పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రెండు చిన్న పోలియో చుక్కలు ఆరోగ్యకరమైన భవితకు బాటలు వేస్తాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అస్మా అన్నారు. ఆదివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో 0-5 పిల్లల సంఖ్య- 2882 రూట్స్ 24 ట్రాన్‌స్టిట్ బూత్ -3 మొబైల్ -01 మున్సిపాలిటీ బస్టాండ్, ఆర్‌టిసి డి, నెల్లూరుపాలెం సెంటర్ ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ బస్టాండ్ వద్ద మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, చిన్నారులకు పోలియోచుక్కలు వేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి, ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి సొసైటీ సభ్యుడు శ్రీరాములు, టిడిపి నాయకులు కొప్పోలు చిన్నపరెడ్డి, సైడ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వాగాల శ్రీహరి, వైద్య సిబ్బంది ఉన్నారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసున్న పల్స్ పోలియో బూత్ ను అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ ఖాదర్ వలీ సందర్శించారు. సంగం సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, డాక్టర్లు శ్రీనివాసులు రెడ్డి, అశోక్ కుమార్‌లతో కలిసి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆరోగ్య విస్తరణాధికారి కొండయ్య, వైద్య సిబ్బంది మాధవ, కవిత, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తూ.చా. తప్పకుండా నెరవేర్చామని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దామరమడుగు గ్రామం అరుంధతీయవాడలో పోలియో దినోత్సవం సందర్భంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించగా ఆదివారం ఆమె పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, టిడిపి నాయకులు ఉప్పు మహేంద్ర, మౌళి, తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల కేంద్రంలోని పలు పల్స్ పోలియో కేంద్రాలను జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ షేక్ ఖాదర్ వలీ పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక పిహెచ్‌సి డాక్టర్ కె.లక్ష్మీనరసింహస్వామి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వాలంటీర్లు, హెడ్స్ స్వచ్ఛంద డైరెక్టర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : పోలియో రహిత సమాజమే ప్రతిఒక్కరి లక్ష్యం కావాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేసి అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సుమన్ యాదవ్, స్థానిక నాయకులు, ఆశ కార్యకర్తలు, స్థానిక పిల్లలు, తల్లులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, సంక్షేమ పాలన ప్రతి ఇంటికి అందించారని, ఆయనొక సంక్షేమ సారథి అని, అదే విధంగా రాష్ట్రానికి అవసరమైన అభివృద్ధిని చేపట్టారని, ఆయనొక అభివృద్ధి వారధి అని వైసిపి నాయకులు పేర్కొన్నారు. వైసిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు తదితరులు కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు అందించి సంబరాలు చేశారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పండ్లు అందజేశారు. వైసిపి నాయకులు ఆంద్రా సుబ్బారెడ్డి, ఇందూరు సురేంద్రరెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, నందా ఓబులేసు, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, తోడేటి మణి, కల్పనారెడ్డి, వెంగళరెడ్డి, కుందేళ్ల వినోద్, జీ బాలఅంకయ్య, సుబ్రహ్మణ్యంరెడ్డి, వెంకటరెడ్డి, కేతా రవీంద్రరెడ్డి, ఎండీ ముజీబుల్లా, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, సురేష్ యాదవ్, సయ్యద్ జమ్రు, బత్తిన నారాయణరెడ్డి, షేక్ రహీం, మాలకొండయ్య, పెంచలయ్య, ప్రకాష్, దాడి శ్రీనివాసులునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎంఎల్ఎ మేకపాటి.విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు ఎఎస్‌పేట మండల వైసిపి కన్వీనర్, పెద్దాయన పందిళ్లపల్లి సుబ్బారెడ్డి, జెడ్‌పిటిసి పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ సూచనల మేరకు, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పులిమి.వెంకట రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జగనన్న జన్మదినోత్సవ కేకును కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు.



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండల వైసిపి కార్యాలయంలో ఆదివారం మాజీసిఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నాగులవరం పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రై సైకిళ్లను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పత్రి అంకుల్లయ్యా, మేకల శ్రీనివాసులు, తోటపల్లి సాగర్, ఏకే సుందర్ రాజ్, కళ్యాణ్, బర్నాల్, పాపయ్య, కిరణ్, రమేష్ రెడ్డి, చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో యువత, విద్యార్థి విభాగం నాయకులు నారాయణ స్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, విజయ కుమార్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో రెడ్‌క్రాస్ సంస్థ పాల్గొని 78మంది వద్ద నుండి రక్తాన్ని సేకరించారు. ఎంపిపి గంగవరపు.లక్ష్మీదేవి, శ్రీనువాసులు నాయుడు, మండల కన్వీనర్ చెన్ను.వెంకటేశ్వర్లు రెడ్డి, నియోజకవర్గ బూత్‌కమిటీ అధ్యక్షులు సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి సహకారం అందించారు. రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ జనార్దన్ రాజు నిర్వాహకులను సన్మానించారు. కార్యక్రమంలో చిలకపాడు సర్పంచ్ సిద్ధంరెడ్డి రమాదేవి, మాగంటి.శ్రీనువాసులురెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు రెడ్డి, సోషల్ మీడియా నాయకులు పొంగూరు సుధాకర్, హజరత్ రెడ్డి, రామ్మోహన్, ప్రతాప్ రెడ్డి, చిన్నా రెడ్డి, రఘురామ్, సుబ్బారావు, ఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, సింగనపల్లి సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి కుటుంబానికి భరోసా కల్పించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన పాలన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందని మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర పి.ఎ.సి. సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం రాముడు పాలెం గ్రామంలో వైసిపి మండల అధ్యక్షులు, రాష్ట్ర రైతువిభాగ జనరల్ సెక్రటరీ మావులూరు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రసన్న కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్, రైతు విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి బట్టేపాటి నరేందర్ రెడ్డి, వైసిపి కోవూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు నల్లపరెడ్డి రంజిత్ కుమార్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ పరిశీలకులు కొండూరు అనిల్ బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : స్థానిక మాజీ ఎంఎల్ఎ వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి నివాసంలో ఆయన ఆదేశాల మేరకు ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును ఏర్పాటుచేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కేకులు కత్తిరించి పంచిపెట్టారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గంధం ప్రసన్న ఆంజనేయులు, పందిటి కామరాజు, కనుమరులపూడి వెంకటనారాయణ, పత్రి మహేశ్వరి, వైసిపి నాయకులు పరుసు మాల్యాద్రి, నెల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి. ఆర్కే కృష్ణారెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి వై.చిన పుల్లయ్య, కనపర్తి రాజశేఖర్, సన్నిబోయిన ప్రసాద్, మహిళ కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని సాలుమానుపురం, దామర మడుగు గ్రామాలలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేకును కట్‌చేసి ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం టౌన్, రూరల్ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి, షేక్ షాహుల్, కౌన్సిలర్లు యానాద రెడ్డి, మోర్ల జయంతి, అనంతమ్మ, ప్రమీలమ్మ, గ్రామ నాయకులు మల్లు జయరామిరెడ్డి, పిడుగు మధు, కడివేటి శ్రీనివాసులు రెడ్డిపాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర ప్రజల కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసు కొచ్చిన పథకాలను మించి తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలు తీసుకువచ్చి జనాల హృదయాలలో చిరస్థాయి ముద్రగా నిలిచారని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జయంతి వేడుకలను నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు నాయకులతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి మండలంలోని 17 పంచాయతీల్లో ప్రతి గ్రామగ్రామాన జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్త లు అభిమానులు నడుమ ఘనం గా నిర్వహించారు. అందులో భాగంగా గుడినరవ గ్రామంలో ఎంపిటిసి అంబటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జయంతి వేడుకలను బాణాసంచా పేలుస్తూ కేక్ కట్ చేసి పంచి డీజే ఏర్పాటు చేసి యువత నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఉదయగిరి బిట్ వన్ ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతి, మాజీ గుడినరవ మాజీ సర్పంచ్ అంబటి సుబ్బారెడ్డి, మాజీ ఎంపిటిసి బాలిబోయిన శ్రీనివాసులు, వైసిపి వీరాభిమాని నాయకులు బాలిబోయిన చిన్న అంకయ్య, ప్రభాకర్, వెంకట నారాయణ, బాలిబోయిన నాని, మాల కొండయ్య, కైలాసకోట రాజా, గొల్లపల్లి ప్రవీణ్, నాగేళ్ల యోహాన్, నల్లిపోగు హజరత్, వీరభద్రారెడ్డి, గ్రామస్తులు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KURNOOL
ARC/KNL No 28 / 2025

Between:-
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd, KURNOOL, Rep. by its Manager/Foreman. …Disputant

Vs

Mr.K.Deepthi & Others. ...Opponents

NOTICE TO OPPONENTS TO 1 TO 5

1) Mrs. DR.K.Deepthi W/o.DR.G.Prathush Ajit Kumar aged 36 years, working as a Doctor MG Director Apple Super Speciality Dental Hosipital Opp Andhra Bank,Padmavathi Centre Podala kur Road Nellore -524004 FlatNo; 103, Ovs Elegent Apartment Nippo Back Side Vedayapalem Nellore-524004
2) Mr. DR.V.Prasad S/o V.Krishna reddy aged 36 years, working as a Doctor MG Director Apple Super Speciality Dental Hosipital opp Andhra Bank,Padmavathi Centre Hno;7-361, Santhi Nagar 4th Street Podalakur Road Dycus Road Nellore-524004
3) Mr. DR.N. Venkatesh S/o N.Bhaskar Rao aged 36 years, Working as a Doctor Working as in kims super spl Ciality Dental Hospital at Amanchevla podalakur Nellore-524345 Hno 4/11, Amancheval , Podalakuur, Nellore-524345
4) DR.T.Manjunath S/o.T.Ramappa aged 41 years, working as a Dental Doctor Prop own Lab Dno;16/6/253, S.R Agraharam Vijaya Mahal Centre. Geete Nellore-524002 Hno;23-1117 Aravinda Nagar, Nellore-524003
5) DR.G. Prathush Ajit Kumar W/o G.Lakshmaiah Aged 35 years working as a Dental Doctor Prathush Hospiteal 25/3/1433 Apple Super Speciality Dental Hospital Podalakuru Road Padmavathi Center, Nellore-524004 Hno; Platno;103,Ovs Elegent APT Nippo Back Side Vedayapalem Nellore - 524004
6) K..Bhagya Sri S/o.V. Prasad aged 29 years, Hno;7-361, Santhi Nagar 4th Street Podalakur Road Dycus Road Nellore-524004
7) G.Lakshmaiah S/o G.Adi Seshaiah aged 68 years , Hno;4-7-1/A, Naidu Peta, ARMUGAM street, Opp: ALCM High school Nellore (town) 524126, Nellore (Dist). ...OPPONENTS

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 6,62,070-00/-against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the23 th day of Dec 2025 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to Produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Give under my hand and seal of the Court on this th 23th day Dec 2025.

Deputy Registrar of Chits, Kurnool

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KURNOOL
ARC/KNL No 30 / 2025

Between:-
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd, KURNOOL, Rep. by its Manager/Foreman. ...Disputant

Vs

Mr.V.Prasad & Others. ...Opponents

NOTICE TO OPPONENTS TO 1 TO 5

1) Mrs1) DR.V.Prasad S/o V.Krishna reddy aged 36 years, working as a Doctor MG Director Apple Super Speciality Dental Hosipital opp Andhra Bank,Padmavathi Centre Hno;7-361, Santhi Nagar 4th Street Podalakur Road Dycus Road Nellore-524004
2) DR.G. Prathush Ajit Kumar S/o G.Lakshmaiah Aged 35 years working as a Dental Doctor Prathush Hospiteal 25/3/1433 Apple Super Speciality Dental Hospital Podalakuru Road Padmavathi Center,Nellore-524004 Hno; Platno;103,Ovs Elegent APT Nippo Back Side Vedayapalem, Nellore-524004
3) DR.K.Deepthi W/o.DR.G.Prathush Ajit Kumar aged 36 years, working as a Doctor MG Director Apple Super Speciality Dental Hosipital Opp Andhra Bank,Padmavathi Centre Podala kur Road Nellore -524004 FlatNo; 103, Ovs Elegent Apartment Nippo Back Side Vedayapalem Nellore-524004
4) DR. T.Manjunath S/o.T.Ramappa aged 41 years, working as a Dental Doctor Prop own Lab SIRI Dental Lab, Srinivasa Agraharam, Vijaya Mahal Centre.Geete Nellore-524002. Residence Address H.no: 27-10-809-2, FCI cololny,Near Mudaluri nayabrahmana kalyana mandapam, Nellore-524004
5) DR.N. Venkatesh S/o N.Bhaskar Rao aged 36 years, Working as a Doctor Working as in KIMS super speciality Dental Hospital at Amanchevla podalakur Nellore-524345. Residence Address H.no 4/11, Amancheval , Podalakuur , Nellore-524345
6) K..Bhagya Sri W/o.V. Prasad aged 29 years, Hno;7-361, Santhi Nagar 4th Street Podalakur Road Dycus Road Nellore-524004
7) G.LakshmaiahS/o G.Adi Seshaiah aged 68 years, H.no:4-7-1/A, Naidu Peta, ARMUGAM street, Opp: ALCM High school Nellore (town) 524126, Nellore (Dist). ...OPPONENTS

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 4,77,748-00/-against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the23 th day of Dec 2025 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to Produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Give under my hand and seal of the Court on this th 23th day Dec 2025.

Deputy Registrar of Chits, Kurnool